క్లుప్తంగా

నేడు, రేపు కృష్ణా జలాల సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో రెండు రోజులపాటు కృష్ణా జలాల సరఫరా నిలిచిపోతుందని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాంపల్లి మండలంలోని ఎస్‌డబ్ల్యూ లింగోటం గ్రామంలోని కృష్ణా జలాల శుద్ధీకరణ ప్లాంట్లలో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు నీటి సరఫరా నిలివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని తెలిపారు. విషయాన్ని గమనించి మున్సిపలసిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

కేంద్ర మంత్రిని కలిసిన గూడూరు నారాయణ రెడ్డి



సన్మానిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరె గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను గురువారం కరీంనగర్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. అనంతరం పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాల గురించి చర్చించారు.

నూతన కమిటీ ఎన్నిక



సీత భాస్కర్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీత భాస్కర్, ఉపాధ్యక్షులుగా కొయ్యడ లింగస్వామి, కడవేరు చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శిగా చింతల రామకృష్ణ, సహాయకార్యదర్శులుగా దోర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్, కోశాధికారిగా కొండమడుగు మల్లేశ్, ప్రచారకార్యదర్శిగా సిరిమల్లె పరమేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా వనం వెంకటేశ్, ఆర్గనైజర్‌గా బావండ్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా దోర్నాల బాల్‌రాజు, విడెం విష్ణు, ఐలయ్య, సీత జగదీశ్, పెండెం భానుప్రకాశ్ ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల అధికారులు ఈపూరి ముత్యాలు, సంగెం చంద్రయ్య, కొ య్యడ సంధ్యా కాశీనాథ్‌లు నూతన కమిటీతో ప్రమాణం స్వీకారం చేయించి సన్మానించారు.

'ఉపాధి' పనులపై ప్రజావేదిక

ఆత్మకూరు(ఎం): మండలంలో గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద 2024–25లో చేపట్టిన రూ. 4.32కోట్ల పనులపై గురువారం మండల పరిషత్‌కార్యాలయంలో ప్రజా వేదిక నిర్వహించారు. సుమారు రూ. 4.32కోట్ల పనులకు సంబంధించి డీఆర్పీలు నివేదిక చదివి వినిపించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి జి. సురేష్, జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీఓ జె. రాములు నాయక్, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, ఎస్‌ఆర్‌పీ నర్సయ్య, ఏపీఓ బి. రమేష్, ఈసీ శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మయుద్దీన్

భువనగిరి : విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మయుద్దీన్ అన్నారు. గురువారం ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సేవలందిస్తున్న మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు కమిటీ ఆధ్వర్యంలో సమకూర్చిన విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హఫీజ్ వసీం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్ చిస్తీ, కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇఫ్తేకర్ వహీం, అత్తహర్, లయిక్ అహ్మద్, జావీద్ ఖాద్రీ, మెయినుద్దీన్ , అబ్దుల్ ఘనీ, సుజావుద్దీన్, సహిద్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

భువనగిరిటౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జ్ చంద్రిక పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, సందీప్, నవీన్,పుట్ట శివ , కార్తీక్, రుద్ర చందు,గణేష్ రెడ్డి నగేష్,బుగ్గ ఉదయ్, కొండల్, నిఖిల్ రెడ్డి, ప్రవీణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణించేదెలా..?



పెద్దగూడెం - జగత్‌పల్లి మధ్య అధ్వానంగా ఉన్న రోడ్డు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దగూడెం, జగత్‌పల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. రోడ్డకు ఇరువైపులా ఉన్న పొలాల నుంచి నీరంతా రోడ్డుపైకి వచ్చి చేరడంతో రోడ్డంతా గుంతలమయంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళలో గుంతలు కన్పించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వర్షాలు కురవాలని పూజలు



కొలనుపాక శ్రీచండీకాసోమేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



రాజాపేటలో బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న రైతులు, మహిళలు

ఆలేరురూరల్: వానలు కురవాలని కోరుతూ మండల పరిధిలోని కొలనుపాకలో శ్రీచండీకాసోమేశ్వర ఆలయ ప్రాంగణంలో గురువారం అఖిల పక్షం నాయకుల ఆధ్వర్యంలో వరుణయాగం నిర్వహించారు. శివలింగానికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగుల శ్రీనివాస్,మోత్కూర్ ఐలయ్య, అరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, శ్రీనివాస్,స్వామి, రాజు,నర్సింహులు, చాడరాజు,ప్రధానఅర్చకులు సోమయ్య,గంగయ్య,చందు పాల్గొన్నారు.

రాజాపేట : వర్షాలు కురవాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో శివాలయ పూజారి వైరాగ్యం చంద్రశేఖర్, సట్టు తిరుమలేష్, శ్రీశైలం, చల్మలపల్లి లక్ష్మణ్, జశ్వంత్, గౌటి లక్ష్మణ్, కోయ మధు, చిగుల్ల బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పుస్తకంతో జ్ఞాన సముపార్జన



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈఓ సత్యనారాయణ

భువనగిరి : పుస్తకంతో జ్ఞాన సముపార్జన సమకూరుతుందని డీఈఓ సత్యనారాయణ అన్నారు. రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ అబ్దుల్ ఘనీ రచించిన రూమికి కహనీయా పుస్తకాన్ని గురువారం డీఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. పుస్తకం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. పుస్తకాలు చదివి జ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ ప్రశాంత్ రెడ్డి, డీసీఈబీ సెక్రటరీ పాండునాయక్, ప్రధానోపాధ్యాయులు రంగరాజన్, సత్యనారాయణరెడ్డి, రాజాపేట ఎంఈఓ చందా రమేష్, హిందీ ఫోరం అధ్యక్షుడు మైలారం సత్తయ్య, డీర్సీ సభ్యులు నర్సిరెడ్డి, అలీ షరీఫ్ , ఉషారాణి, రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.9.90కోట్ల వడ్డీలేని రుణాలు, 11.53 లక్షల లోన్‌బీమా, రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కులను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ హనుమంతరావుతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి ఆలేరు పట్టణంలో త్వరలో పెట్రోల్‌బంక్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా మహిళలను 25 బస్సులకు యజమానులను చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. తెల్ల రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వారం రోజుల్లో కార్డు అందేలా ప్రభుత్వం చర్య తీసుకుంటుందన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తూ, వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ మహిళలను మంచి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చౌటుప్పల్ వద్ద వ్యాపార కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగిరెడ్డి, రాష్ట్ర అధికారిణి దివ్య,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఇజాజ్, సీహెచ్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు : మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కలెక్టర్

సమస్యల పరిష్కారం మరింత సులభతరం

ఆలేరు: వార్డు కార్యాలయాల ఏర్పాటుతో సమస్యల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డులో కొత్తగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వార్డు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి నూనె, సబ్బులు, దుస్తులు పంపిణీ చేశారు. మున్సిపల్ సిబ్బంది జవాబుదారీతనంతో పని చేయాలని సూచించారు. అంతకుముందు అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు వార్డు కార్యాలయాన్ని సందర్శించి, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, బిల్ కలెక్టర్ యాదగిరి,వార్డు అధికారులు, ఆర్పీలు, కాంగ్రెస్ నాయకులు ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : వార్డు కార్యాలయం ప్రారంభిస్తున్న విప్ ఐలయ్య, ఎమ్మెల్సీ సత్యం

వార్డు కార్యాలయం ప్రారంభం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలి టీలోని 1వ వార్డు కార్యాలయాన్ని గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తె లిపారు. ఒక్కో వార్డు కార్యాలయంలో వార్డు ఆఫీసర్‌తో పాటు 8మంది సిబ్బంది ఉంటారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, ఏఎంసీ చైర్‌పర్సన్ చైతన్య, మాజీ కౌన్సిలర్లు గౌళికార్ అరుణ, గుండ్లపల్లి వాణి, సీస విజయలక్ష్మీ కృష్ణ, ముక్కెర్ల మల్లేష్, బిట్టు సరోజ హరీష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

- చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని సాయినగర్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకన్నారు. స్టీల్, సిమెంట్ ధరలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్ణయించిన ధర కంటే స్థానిక వ్యాపారులు ఎక్కువ ధరకు విక్రయిస్తారని తెలపడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్య తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన 299 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వండిన అన్నం, కూర, చారును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, వార్డుఆఫీసర్ శ్రీనివాస్, ఎంఈఓ ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, శ్రీలత, ఉపాధ్యాయులు ఉన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సాయినగర్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న ఆర్డీఓ

ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం డీఎల్‌పీఓ శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులు ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ రాములు నాయక్, కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.

వలిగొండ : ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ జలంధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో నరేందర్, సైదులు, స్నేహలత, మత్స్యగిరి, పావని, సరిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

వలిగొండ : ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఇంటర్ బోర్డు అదనపు కార్యదర్శి భీమ్ సింగ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో పరిసరాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశనే కీలకమని, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలన్నారు. గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్, అధ్యాపకులు పరుశురాం, కృష్ణ, వెంకటాచారి, మురళి, భిక్షం, విజయ్, గోపీనాథ్ ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

యాదగిరిగుట్ట: ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచేందుకు కృషి చేయాలని డీఐఈఓ రమణి సూచించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆమె సందర్శించారు. తరగతి గదులను తనిఖీ చేశారు. బోధన ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో నిర్వహించే సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులంతా హాజరయ్యేలా చూడాలన్నారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ మంజుల ఉన్నారు.



యాదగిరిగుట్ట : జూనియర్ కళాశాల అధ్యాపకులతో మాట్లాడుతున్న డీఐఈఓ రమణి

కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

భువనగిరి : జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, పేషెంట్ కేర్ కార్మికులకు కనీస వేతనం కింద రూ.26వేలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో జరిగిన మెడికల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికుల టెండర్ల కాలపరిమితి ఆగస్టుతో ముగుస్తుడడంతో వెంటనే కొత్త టెండర్లు వేసి కనీస వేతనం చెల్లించాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, కార్మికులు గుండు వాణి,లక్ష్మమ్మ, కమలమ్మ,నరసింహ, లావణ్య, కృష్ణవేణి, భారతమ్మ, నాగరాణి,శారద, విజయలక్ష్మీ, పద్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వాడకం తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలి

ఆలేరు: విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించి..చదువుపై దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. గురువారం ఆయన ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నోట్ పుస్తకాలను పరిశీలించారు. ఇద్దరు విద్యార్థులు యూనిఫాం వేసుకురాకపోవడంతో కారణాలు తెలుసుకుని తప్పక స్కూల్ యూనిఫాం వేసుకుని రావాలన్నారు. అవసరం మేరకు పరిమితంగా సెల్‌ఫోన్ వాడాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ ఎర్ర లక్ష్మీ,హెచ్‌ఎం దాసరి మంజుల, ఉపాధ్యాయులు దూడల వెంకటేష్, హేమలత, సత్యనారాయరెడ్డి, పోరెడ్డి రంగయ్య ఉన్నారు.



ఆలేరు : విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

భువనగిరిటౌన్ : డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాటర్ పైప్ లైన్ల పనులు త్వరగా పూర్తిచేసి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు ఇచ్చి నీటి సరఫరా అయ్యేలా చూడాలన్నారు. విద్యుత్, డ్రెయినేజీ పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రామలింగం, పలువురు అధికారులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలని వినతి

భువనగిరిటౌన్ : ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ పాఠశాలల బస్సులను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీటీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు మచ్చ సందీప్ వినయ్, చిప్పలపల్లి వంశీ పాల్గొన్నారు.

'డీట్' పోస్టర్ ఆవిష్కరణ

అడ్డగూడూరు : నిరుద్యోగుల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన డీట్ (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ) పోర్టల్‌కు సంబంధించిన పోస్టర్‌ను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ శంకరయ్య , ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, కార్యదర్శులు పాల్గొన్నారు.

టై, బెల్టులు అందజేత

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన పురోహితుడు కారంపూడి గాయత్రి కృష్ణమాచార్యులు గురువారం టై, బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.ఉపేందర్‌జీ మాజీసర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ పిట్ట రాంరెడ్డి, ఏఏపీసీ చైర్మన్ చిల్ల ప్రేమలత ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, స్వర్ణలత, ప్రశాంతి, వేముల సైదులు, యాదయ్య పాల్గొన్నారు.

పుస్తకాలు బహూకరణ

వలిగొండ : పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ కవి రెబ్బ మల్లికార్జున్ ఆయన రచించిన పుస్తకాలతో పాటు పద్మశ్రీ పురస్కార గ్రహిత ఆచార్య డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య జీవిత చరిత్ర పుస్తకాలు, పలు పోటీ పరీక్షల పుస్తకాలను గురువారం శాఖా గ్రంథాలయానికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యాల స్వామి, మచ్చ సాయితేజ, రెబ్బ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ : మున్సిపల్ కేంద్రంలోని 18వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు నాయకులు, కాలనీవాసులు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. నీటి సరఫరా, వీధి కుక్కలు, కోతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వినతిప్రతం అందజేసిన వారిలో మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజభాస్కర్, కాలనీవాసులు భీమిడి మోహన్‌రెడ్డి, గుర్రం వెంకటేశం, కాసోజు లింగాచారి, బీమిడి రాంరెడ్డి, నిర్మల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పీఎం చిత్రపటానికి పాలాభిషేకం

యాదగిరిగుట్ట: ఘట్‌కేసర్ నుంచి భువనగిరి రైల్వే స్టేషన్ వరకు ఎంఎంటీఎస్ రైలు పనులకు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం బీజేపీ నాయకులు గురువారం మండల కేంద్రంలో పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, జిల్లా భానుచందర్, కోశాధికారి మిట్ట వీరేష్, కార్యదర్శులు ఆలేటి కర్ణా, ఆవుల సత్యనారాయణ, పలుగుల సురేష్, నల్లా వెంకటరెడ్డి, రంగ సత్యం, మల్లేష్, దొమ్మాట నరేష్, రాజిరెడ్డి, రుద్రాక్ష నవీన్, శ్రీకాంత్, భాను, నాగేందర్, ప్రశాంత్, మధు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే, ఎంపీ చిత్రపటాలకు ..

భువనగిరిటౌన్ : ఘట్కేసర్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ రైల్వే లైన్ వచ్చేందుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి చిత్రపటాలకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవైస్‌చిస్తీ, నాయకులు ప్రమోద్‌కుమార్,అతహార్, బర్రె జహంగీర్, మజహార్, నర్సింహా, ఏజాజ్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

భువనగిరి : ఈ నెల 22,23 తేదీల్లో రాయగిరిలో నిర్వహించే గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడవ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను గురువారం మండలంలోని గొస్నగర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆసంఘం మండల కార్యదర్శి గోపాలకృష్ణ, జహంగీర్, రాములు, యాదయ్య, ఐలయ్య, కిష్టయ్య, బీమయ్య, పర్వతాలు, నరేందర్, మహేందర్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

మోత్కూరు : గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లుల విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని సర్పంచ్‌ల సంఘం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం



బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్

ఆలేరురూరల్ : ప్రతి పల్లె బస్సు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గద్దిరిగుట్ట నుంచి జీడికల్ వరకు ఏర్పాటు చేసిన కూకట్‌పల్లి డిపోకు చెందిన రెండు ఆర్టీసీ బస్సులను గురువారం డిపో మేనేజర్ హరితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆలేరు జాతీయ రహదారిపై కొద్దిసేపు బస్సును నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. బస్సు సర్వీస్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సీఐ శ్రీలత, ఏడీసీ సూరిబాబు, జెన్నె సిద్దులు, సారయ్య, రమేష్, మధు, కుమార్, సత్యరాజయ్య, రాజు యాదగిరి పలువురు నాయకులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సులు కేటాయించాలి



రాస్తారోకో చేస్తున్న నాయకులు

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత బస్సులు కేటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శాంతికుమార్ అన్నారు. విద్యార్థుల ఉచిత ఆర్టీసీ బస్సులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రైతు బజార్ ఎదుట హైదరాబాద్–వరంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు నల్ల నరేందర్, నాయకులు అశోక్ యాదవ్, లింగస్వామి, వెంకటేష్, శ్రీకాంత్, అశోక్, నరేందర్, నగేష్, సంజీవ, ఉపేందర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మాటూరి బాలరాజు, జిల్లా అధ్యక్షుడు స్వరూపంగా ప్రకాష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తానని మోసం చేసిందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మనోహర, పార్వతి, ఉపాధ్యక్షుడు అంజయ్య, గడ్డం యాదగిరి, ఏర్పుల శివయ్య, లింగం నాయక్, శ్రీహరి, లింగస్వామి, విజయ్, రంగ సంతోష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భువనగిరి : ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్ద రాజేష్ అన్నారు. గురువారం మండలంలోని వడపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన వికలాంగుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధానకార్యదర్శి గడ్డం ఖాసీం, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాలి

చౌటుప్పల్ : దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, వీహెచ్‌పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కండర క్షీణిత వ్యాధిగ్రస్తులకు రూ. 15వేల పింఛన్ ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు బోయ లింగస్వామి, బర్రె శంకర్, దేవేందర్, శ్రవణ్‌కుమార్, వీరన్న, సాయిరెడ్డి, రాంరెడ్డి, అలివేలు, అంజయ్య, ప్రభాకర్, లింగస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు



ప్రశంస పత్రాలు అందుకున్న కుటుంబ నియంత్రణలో ఉత్తమ సేవలందించిన వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, చిత్రంలో కలెక్టర్ హనుమంతరావు, వైద్యసిబ్బంది

చెట్ల తీగల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



తొలగించిన స్తంభానికి అల్లుకున్న చెట్ల తీగలు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలోని చెట్ల తీగలు, పిచ్చి మొక్కలు అల్లుకుపోయి ప్రమాదకరంగా విద్యుత్ స్తంభంపై గురువారం సాక్షి దినపత్రికలో 'అల్లుకున్న నిర్లక్ష్యం'అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలకు అలుముకున్న పిచ్చి మొక్కలను, చెట్ల తీగలను తొలగించారు.